


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

గురువారం 29 మే 2025

పేజీలు - 08


వైసిపి నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి 3 లో

# యుగపురుషునికి నివాళి



**మహానాడు ప్రాంగణం నుంచి కడప మేజర్‌న్యూస్ ప్రతినిధి :**

కడపలో మహానాడు రెండోరోజు అట్టహాసంగా ప్రారంభమైంది. రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ నేతలు, శ్రేణులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించారు. మహానాడు తొలిరోజు పలు కీలక అంశాలపై చర్చించుకున్నట్లు చెప్పారు. పార్టీ బలోపేతం, రాష్ట్ర ప్రజలకు మేలుచేసేలా చర్చలు సాగాయని వివరించారు. తెలుగుజాతి మొత్తం ఆరాధించే ...మిగతా 2పేజీలో

టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా మరోసారి

## చంద్రబాబు

మహానాడులో ప్రమాణ స్వీకారం



వార్త 4పేజీలో






రాష్ట్ర పండుగగా

## ఎన్టీఆర్ జయంతి



టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసులు రెడ్డి 2లో

జగన్ కడప జిల్లా ప్రజలను మోసం చేశారు

# ఎన్టీఆర్ ఆదర్శ ప్రాయం, స్ఫూర్తి దాయకం

### మనకు రాముడు,శ్రీకృష్ణుడు అంటే ఎన్టీఆరే

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప - మేజర్ న్యూస్**

నందమూరి తారక రామారావు ప్రతి ఒక్కరికి ఆదర్శ ప్రాయం, స్ఫూర్తి దాయకం అని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ హాల్ నందు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నంద మూరి తారక రామారావు 102 జయంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ...మిగతా 8పేజీలో






సూర్య
www.suryaa.com
KADAPA
కడప జిల్లా
గురువారం
29 మే 2025

## రాష్ట్ర పండుగగా ఎన్టీఆర్ జయంతి



మహానాడు ప్రాంగణం నుంచి ప్రత్యేక ప్రతినిధి

ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్ణయించడం చాలా ఆనందంగా ఉందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాసులరెడ్డి తెలిపారు. రెండవ రోజు మాహానాడు వేదికపై శ్రీనివాసులరెడ్డి మాట్లా డుతూ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నిర్వహించే మహానాడు కార్యక్ర మాన్ని కడపలో నిర్వహించాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌తో పాటు ఇతర పార్టీ పెద్దలకు నా ధన్యవాదాలు. వైఎస్ఆర్ జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా నామకరణం చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని కడపజిల్లా ప్రజలు స్వాగతిస్తున్నారు. రాయలసీమ రైతాంగం గురించి, ఈ ప్రాంతంలో సాగు, తాగునీటి ప్రాజెక్టుల గురించి ఆలోచించిన ఏకైక పార్టీ టీడీపీ అని గర్వంగా చెబుతున్నాను. 1982లో టీడీపీని స్థాపించిన తర్వాత, అధికారంలోకి వచ్చాక రైతుల సమస్యలను తీర్చడానికి ఎన్టీఆర్ తెలుగుగంగ ప్రాజెక్టును ఏర్పాటు చేశారు. హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులు, కెసి కెనాల్ మోడరైజేషన్, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులన్నింటినీ చంద్రబాబు ముందుకు తీసుకెళ్లారు. హంద్రీనీవా ప్రాజెక్టును మనం అధికారంలోకి వచ్చిన తొలి సంవత్సరంలోనే రూ.3,800కోట్లతో పూర్తిగా 565 కిలోమీటర్లు మోడరైజేషన్ చేసిన పనులను వైసీపీ నేతలు చూడాలి. 2014-19 మధ్య కాలంలో సాగునీటి ప్రాజెక్టులకు రూ.80వేల కోట్లు ఖర్చు చేస్తే, ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం రూ.20వేలకోట్లు ఖర్చు చేసి, రూ.18వేల కోట్లు బకాయిలు పెట్టి రాయలసీమ నీటిపారుదల వ్యవస్థను నాశనం చేసింది. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమకు గుండెలా పనిచేసేది. పోలవరం నుండి వచ్చే 200టీఎంసీ నీటిలో శ్రీశైలం వచ్చే నీటిని రాయలసీమకు మళ్లించి, రాయలసీమను సస్యశ్యామలం చేయాలని చంద్రబాబుగారు పోలవరాన్ని 72శాతం పూర్తి చేశారు. చంద్రబాబుగారు నిర్మించిన పోలవరం ప్రాజెక్టును జగన్ ప్రభుత్వం నాశనం చేసిందని శ్రీనివాసులరెడ్డి ఆరోపించారు. 2019-24 మధ్య జగన్మోహన్ రెడ్డి రూ.12వేల కోట్లతో జీఓలు ఇచ్చి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేశారు, కానీ పనులు అడుగు కూడా ముందుకు కదలలేదు. 2014లో పులివెందులలో చీని చెట్లు ఎండిపోతున్నాయని చంద్రబాబుకి రైతులు మొరపెట్టుకుంటే హెచ్.ఎల్.సి నుండి చిత్రావతికి నీరు ఇచ్చి చీని చెట్లను కాపాడారు. 2014-19 మధ్య గండికోట ప్రాజెక్టును పూర్తిచేసి సీబీఆర్, చిత్రావతి, పైడిపాలెం ప్రాజెక్టులు పూర్తిచేసి పులివెందులకు నీరు ఇచ్చిన ఘనత చంద్రబాబుగారే. 50ఏళ్లుగా పులివెందులలో ప్రజాప్రతినిధులుగా ఉన్న వైఎస్ కుటుంబం పులివెందులకు సాగునీటి కోసం డిస్ట్రిబ్యూటరీ పనులు పూర్తిచేయకుండా రైతులకు కనీసం నీరు అందించలేదు. కడపజిల్లా ప్రజలను మోసం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి ఒక్కడే. కడప జిల్లాలో మహానాడు పెట్టి చంద్రబాబుగారు బిల్డప్ ఇస్తున్నాడని జగన్మోహన్ రెడ్డి అంటున్నట్లు వార్తలొస్తున్నాయి. వీలైతే మరో మహానాడును పులివెందులలోనే నిర్వహిస్తామన్నారు. తెలుగుదేశంపార్టీ సత్తా ఏంటో చూపించడానికి తెలుగుదేశం కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారు. 43ఏళ్లలో తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి, ఎస్ఆర్బీసీ, కెసి కెనాల్ మోడరైజేషన్, మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టులు మొదలు పెట్టింది టీడీపీనే, వాటిని పూర్తి చేసేది కూడా టీడీపీనే. కొప్పర్తి, ఓర్వకల్లులో ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేస్తున్న చంద్రబాబు రాయలసీమకు ఎంత ప్రాధాన్యతనిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. రాయలసీమకు టీడీపీ మంచి చేసిందా! వైసీపీ మంచి చేసిందా! అనే అంశం మీద వైసీపీ నేతలు ఓపెన్ డిబేట్‌కు రావాలని సవాల్ విసురుతునన్నారు. 43ఏళ్ల తర్వాత యువనేత నారా లోకేష్ కార్యకర్తల్లో ఆత్మస్థైర్యాన్ని నింపుతున్నారు. టీడీపీ 75ఏళ్ల సమావేశం లోకేష్ అధ్యక్షతన జరగాలని, చంద్రబాబుగారి తర్వాత స్థానం లోకేష్ గారికి ఇవ్వాలని కడప మహానాడు కోరుకుంటోందని రెడ్డెప్పగారి శ్రీనివాసులరెడ్డి తెలిపారు.

### మహానాడుకు పక్కగా బస్సులు ఏర్పాటు

### అధికారులతో ఎమ్మెల్యేలు, మంత్రులు సమీక్షా.

తెలుగుదేశం మహానాడు -2025 లో భాగంగా చివరి రోజైన గురువారం నిర్వహించే బహిరంగ సభకు ఐదు లక్షల మంది వరకు హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపోల నుండి కడపకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తామని, కార్యక్రమం అనంతరం అందరినీ సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఏర్పాట్లు పూర్తి చేశామని రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కడప ఈడి కార్యాలయంలో ఎమ్మెల్యేలు,మంత్రులు ఆర్టీసీ అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ప్రజాప్రతినిధులు సూచించారు.

# యుగపురుషుడికి నివాళి

- ✦ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మహానాడు ఘణనివాలి
- ✦43 ఏళ్లుగా టీడీపీ జెండా రెపరెపలాడుతుందంటే కార్యకర్తలే కారణం
- ✦మళ్లీ జన్మ ఉంటే తెలుగు జాతి కోసం తెలుగుగడ్డపైనే పుడతా..
- ✦ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా పాలన..
- ✦నా దగ్గర మీ ఆటలు సాగవు..ఖబడ్దార్!
- ✦సీఎం నారా చంద్రబాబు నాయుడు వార్నింగ్
- ✦వివేక హత్యకేసు విషయంలో నన్నే మోసగించారు
- ✦సోషల్ మీడియాలో ఆడబిడ్డలపై దుష్ప్రచారాలు చేశారు
- ✦అట్టహాసంగా రెండవ రోజు మహానాడు



**మహానాడు ప్రాంగణం నుంచి కడప మేజర్‌న్యూస్ ప్రతినిధి :**

ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని చంద్రబాబు పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు జయంతి అంటే తెలుగుజాతికి పండగరోజని తెలిపారు. ఒకే వ్యక్తి రెండు రంగాల్లో రారాజుగా రాణించడం చరిత్రలో చూడలేదన్నారు. తెలుగు సినీచరిత్రలో ఎవరెస్ట్‌గా ఆయన ఎదిగారని వివరించారు. నీతి నిజాయతీ, పట్టుదల ఎన్టీఆర్ ఆయుధాలని తెలియజేశారు. ఆత్మగౌరవం, ఆత్మాభిమానాన్ని వీడని నేతని చంద్రబాబు వ్యాఖ్యానించారు. నందమూరి తారక రామారావు 33 సంవత్సరాలు వెండితెరకు 13 ఏళ్లు రాజకీయాల్లో అద్వితీయ చరిత్ర సృష్టించారు. ఎన్టీఆర్ అంటే పేదవాడికి భరోసా రైతులకు నేస్తం. అన్ని వర్గాలు కీర్తించే ఏకైక నాయకుడు ఎన్టీఆర్. అధికారమంటే బాధ్యత పదవి అంటే సేవ అని నిరూపించారు. పాలకులంటే సేవకులని చెప్పి దేశ రాజకీయాల అర్థాన్నే మార్చారు. ఆయన రూపొందించిన పసుపు జెండా శాశ్వతంగా ఉంటుంది. తెలుగుజాతి ఉన్నంతవరకు ప్రజలకు నందమూరి తారక రామారావు గుర్తుంటారు. తెలుగు ప్రజల నమ్మకం, విశ్వాసం, భరోసా టీడీపీ జెండా. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో కొత్త ఒరవడి సృష్టించారని చంద్రబాబు చెప్పారు. తెలుగుజాతిని 2047కు ప్రపంచంలోనే ప్రథమస్థానంలో ఉంచాలి. రాబోయే 40 ఏళ్లకు రోడ్‌మ్యాప్‌నకు రూపకల్పన చేసుకున్నాం. నా తెలుగు కుటుంబం కోసం ఆరు శాసనాలు చేసుకున్నాం. మళ్లీ జన్మ ఉంటే తెలుగు జాతి కోసం తెలుగుగడ్డపైనే పుడతా. కార్యకర్తే అధినేత శ్రేణులే సుప్రీం ఇది పార్టీ సిద్ధాంతం. 45 రోజుల్లో కోటికి పైగా సభ్యత్వం నమోదు చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం. తొలిసారి అసెంబ్లీకి 65 మంది యువతకు సీట్లు ఇచ్చిన చరిత్ర టీడీపీది. 61 మంది గెలిచారు. నూతన నాయకత్వం తీసుకొచ్చాం. అతి చిన్న వయస్సులో కేంద్రంలో మంత్రిగా రామ్మోహన్‌నాయుడు ఉన్నారని' చంద్రబాబు పేర్కొన్నారు.

**ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా పాలన..**

తెలుగుదేశం కొత్త తరహా పాలనకు శ్రీకారం చుట్టిందని సీఎం చంద్రబాబు వివరించారు. ప్రజాభిప్రాయాలకు అనుగుణంగా పాలన అందిస్తున్నట్లు చెప్పారు. 43 ఏళ్లుగా టీడీపీ జెండా రెపరెపలాడుతుందంటే కార్యకర్తలే కారణమని తెలిపారు. శ్రేణులకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రజలకు దగ్గరగా కార్యకర్తలు ఉండాలన్నారు. ప్రజలు మెచ్చే పాలన అందించాల్సిన బాధ్యత మనపై ఉందని చంద్రబాబు వెల్లడించారు.

**వివేక హత్యకేసు విషయంలో నన్నే మోసం చేశారు...**

వివేకా హత్యకేసు విషయంలో నాలాంటి నాయకుణ్నే మోసం చేయగలిగారని సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. గుండెపోటుతో వివేకా చనిపోయారని ప్రచారం చేశారు. అందరిలా నేనూ నమ్మా. సాయంత్రానికి గొడ్డలిపోటు విషయం బయటికి వచ్చింది. నాపై నెపం వేసేందుకు దుష్ప్రచారాలు చేశారు. రాజకీయాల్లో కరడుగట్టిన నేరస్థులను ఎదుర్కొంటున్నాం. కోవర్టులుగా ఉంటూ ఇష్టారీతిలో హత్యా రాజకీయాలు చేస్తున్నారు. నేరస్థులు చేసే కనికట్టు మాయపై అందరూ అప్రమత్తంగా ఉండండి.. అంటూ చంద్రబాబు చెప్పారు. నేరస్థులూ ఖబడ్దార్ తన దగ్గర ఎవరి ఆటలు సాగవని చంద్రబాబు హెచ్చరించారు. కోవర్టులను పార్టీలోకి పంపాలనుకుంటే మీ ఆటలు సాగవని చెప్పారు. వలస పక్షులు వస్తాయి పోతాయన్నారు. నిజమైన కార్యకర్త శాశ్వతంగా ఉంటారని తెలిపారు. కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలని కార్యకర్తలకు చెబుతున్నట్లు పేర్కొన్నారు. నేరస్థులు చేసే కనికట్టు మాయపై అందరూ అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. సోషల్ మీడియాలో ఆడబిడ్డలపై దుష్ప్రచారాలు చేస్తే సహించం. ఆడబిడ్డలపై ఆసభ్యంగా ప్రవర్తించిన వారికి అదే చివరిరోజు అవుతుంది. రాజకీయంగా, ఆర్థికంగా నా ఆడబిడ్డలు మగబిడ్డలతో సమానంగా ఉండాలి. అన్నదాతగా అండగా ఉంటూ సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చాం. అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేశాం. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులు, పోలవరం పూర్తిచేస్తాం. రాష్ట్రం మొత్తం సస్యశ్యామలం చేసే బాధ్యత మాది. యువశక్తి నిర్వీర్యం కావడానికి వీల్లేదని' చంద్రబాబు అన్నారు.

**'తెలుగుజాతి -విశ్వఖ్యాతి' - ప్రవేశపెట్టిన టీడీపీ నేత నక్కా ఆనంద్ బాబు**

కడప మహానాడులో తెలుగుజాతి - విశ్వఖ్యాతి తీర్మానాన్ని టీడీపీ పొలిట్?బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు ప్రవేశపెట్టగా నన్నూరి నర్సిరెడ్డి బలపరిచారు. తెలుగుజాతి విశ్వఖ్యాతి అనేది చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన నాటి నుండి విశ్వవ్యాప్తంగా ఖ్యాతి గడించిందని నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. టీడీపీ ఎన్నారై విభాగం అనేక రాష్ట్రాల్లో విస్తరించి తెలుగుజాతి విశ్వఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిందని ఈ సందర్భంగా నక్కా వెల్లడించారు. తండ్రి ఆశయాలకు అనుగుణంగా తెలుగుజాతి కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో అంచెలంచెలుగా ఎదిగేలా నారా లోకేశ్ అభివృద్ధి చేస్తున్నారని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో నారా లోకేశ్ ఆధ్వర్యంలో తెలుగు జాతి కీర్తిని విశ్వవ్యాప్తంగా అభివృద్ధి చేస్తారని దానికి మనమందరం కృషి చేయాలని కోరుకుంటున్నామని అన్నారు. అదేవిధంగా సమాజంలో ఉన్నటువంటి విద్యా వ్యవస్థల్లో సమూల మార్పులు తీసుకొచ్చి సాంకేతిక రంగాల్ని, ఐటీ రంగాల్ని మంత్రి లోకేశ్ అభివృద్ధి చేసారని కీర్తించారు. ఇంజినీరింగ్ కాలేజీలు ప్రవేశపెట్టి ఐటీకి, టెక్నాలజీకి, సాఫ్ట్ వేర్ రంగాలకు బాటలు వేశారని గుర్తు చేశారు. అప్పట్లో రాజకీయం అంటే సామాన్యుడికి అందుబాటులో లేకుండా కొంత మందికి మాత్రమే న్యాయం చేసేలా ఉన్న రోజులు నుంచి ఎన్టీఆర్ పార్టీని స్థాపించి ప్రతి ఒక్కరికీ సామాజిక న్యాయాన్ని అందించారని గుర్తు చేసారు.

**విద్యుత్ రంగంలో మార్పులపై తీర్మానం**

విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు పై మహానాడులో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానాన్ని టీడీపీ నేత సక్కా సాయి బాబా బలపరిచారు. దేశంలో మొట్టమొదటిగా విద్యుత్ సంస్కరణలు అమలు చేసింది సీఎం చంద్రబాబు అని మంత్రి గొట్టిపాటి తెలిపారు. 1998లో విద్యుత్ రంగ సంస్కరణలను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన నేత చంద్రబాబు అని వెల్లడించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని మంత్రి గొట్టిపాటి వ్యాఖ్యానించారు. వైఎస్సార్సీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని మండిపడ్డారు. పారిశ్రామికవేత్తలను రాష్ట్రం నుంచి తరిమికొట్టిన చరిత్ర హీనుడు జగన్ మోహన్ రెడ్డి అని దుయ్యబట్టారు. తన అనుయాయులకు దోచిపెట్టి విద్యుత్ రంగంపై రూ.1.29 లక్ష కోట్లు భారం మోపిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. 17 మంది ముఖ్యమంత్రులు 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా మార్చితే ,అందులో 15 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఘనత చంద్రబాబుదే అన్నారు. ప్రధాన మంత్రి కార్యక్రమంలో పెట్టుబడిదారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి ఆకట్టుకున్న ఒకే నాయకుడు చంద్రబాబు అని మంత్రి గొట్టిపాటి కొనియాడారు. 72 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. రైతులకు పగటి పూటే నాణ్యమైన ఉచిత విద్యుత్?ను ప్రభుత్వం అందిస్తుందని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారుడిని, ఉత్పత్తిదారునిగా తమ ప్రభుత్వం మార్చుతుందన్నారు. రూ.65 వేల కోట్లతో రిలయన్స్ 500 సీబీజీ ప్లాంట్లను రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సీబీజీ ప్లాంట్ల ద్వారా రాష్ట్రంలో 2.5 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో లక్ష కోట్ల పెట్టుబడితో సోలార్ ఎనర్జీ ప్లాంట్స్?ను ఏర్పాటు చేస్తున్నాయన్నారు. పూడిమడకలో 1,200 ఎకరాల్లో గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ హైడ్రోజన్ హబ్?ను ఏర్పాటు చేస్తుందని వెల్లడించారు. 2030 నాటికి ఏటా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా రాష్ట్రంలోని సుమారు 57 వేల మందికి ఉద్యోగ అవకాశాలు రానున్నాయని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు.



# మోడల్ డీఎస్సీకి అపూర్వ స్పందన

## యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్
## సిఐటియు జిల్లా కార్యదర్శి కే నాగేంద్రబాబు



బద్వేల్ మేజర్ న్యూస్ భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య బద్వేల్ పట్టణంలోడివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ డీఎస్సీ పరీక్షకు అభ్యర్థుల నుండి అపూర్వ స్పందన లభించిందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ తెలిపారు బుధవారం డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డీఎస్సీ మోడల్ పరీక్షను నిర్వహించడం జరిగింది ఈ పరీక్షకు ముఖ్య అతిథిగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి కే నాగేంద్రబాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... డివైఎఫ్ఐ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ ఎగ్జావ్‌కు డిఎస్‌సికి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఈ ఎగ్జామ్ ఉపయోగపడుతుందని అన్నారు ఈ ప్రశ్న పత్రం ప్రముఖ విద్యావేత్త మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు తయారు చేశారని భవిష్యత్తులో బాగా చదివి ఉపాధ్యాయ పోస్టులు సాధించాలని లక్ష్యాన్ని సాధించాల న్నారు డివైఎఫ్ఐ యువజన సంఘం నిరుద్యోగ సమస్యలు పరిష్కారాని కి పోరాటాలే కాకుండా ఇలాంటి మోడల్ టెస్టులు పెట్టి నిరుద్యోగుల ను ఎంకరేజ్ చేయడం మంచిదన్నారు కాబట్టి ఈ మోడల్ పరీక్షకు బద్వేల్ పట్టణంలో అపూర్వ స్పందన వచ్చిందన్నారు ఈ కార్యక్ర మంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఎస్ కే ఆదిల్ పట్టణ ఉపాధ్యక్షులు సంగుటూరు ప్రవీణ్ కుమార్ సుధాకర్ కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి

## పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి



పులివెందుల మేజర్ న్యూస్ పులివెందులలో ఎక్కడ చూసినా వైస్సార్ విగ్రహాలే ఉన్నాయి మేము ఎక్కడ కూడా వైస్సార్ విగ్రహాన్నికి కట్టలేదు వైసిపి నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని బీటెక్ రవి వైసీపీ నాయకులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ముఖంగా మాట్లాడుతూ మేము కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదు మీరు కక్షసాధింపు చర్యలు చేపడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనరు. వైసీపీ నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి రెచ్చగొట్టేలా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించుకుంటా రు. మాకు వైస్సార్ మీద ఉంది మీకు నిజంగా వైస్సార్ మీద ఉంటే వైస్సార్ తమ్ము డు వివేకానంద రెడ్డిని చంపిన నాయకుల కాలర్ పట్టుకోవాలి. మహానాడు సందర్భంగా కడప మహానాడుకు పులివెందుల మీదుగా వచ్చే మా కార్యకర్తల కోసం మేము భోజన సదుపాయాలు ఏర్పాటు చేసుకుంటుంటే మీరు రెచ్చేగొట్టేలా వ్యవహరుస్తున్నారు. మమ్మల్ని రెచ్చకోడితే తీవ్ర పరిణామాలు ఎదుర్కొవల్సి వస్తుందని హితువు పలికారు.

# తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక తారకరామారావు

## వైవియు కుల సచివులు ఆచార్య పి. పద్మ



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దేశమంతా వెలుగులీనేలా చేసిన ప్రఖ్యాత నటులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావును స్మరించుకోవడం మనందరి బాధ్యత అని యోగి వేమన విశ్వవిద్యాలయ కుల సచివులు ఆచార్య పి.పద్మ , ప్రధానాచార్యులు ఆచార్య రఘునాథ రెడ్డి అన్నారు. ఎన్.టి. రామారావు జయంతిని రాష్ట్ర ఉత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసిన జారీ చేసిన నేపథ్యంలో యోగి వేమన విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని పరిపాలన భవనంలో డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు నిర్వహిం చారు. ఎన్టీఆర్ చిత్రపటానికి విశ్వవిద్యాలయ కుల సచివులు ఆచార్య పి.పద్మ , ప్రధానాచార్యులు ఆచార్య రఘునాథ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఎన్.టి. రామారావు దార్శనిక నాయకత్వం, కళా ప్రతిభ తెలు గు భాష పట్ల అచంచలమైన అంకితభావం ఆంధ్రప్రదేశ్ పై చెరగని ముద్ర వేసిందన్నారు. తెలుగు భాష సంస్కృతిని "కేవలం వారసత్వంగా మాత్రమే కాకుండా తెలుగు ప్రజల సమిష్టి విధికి పునాదిగా" చూడటానికి ఎన్టీఆర్ తరతరాలను ప్రేరేపించారని కొనియాడారు. "ఎన్టీఆర్ జీవితాన్ని గమనిస్తే, పట్టుదల, సంకల్ప బలము, ప్రజల పట్ల ప్రేమ, పరిపూర్ణ నాయకత్వ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తాయి. విద్యార్థులు చదువుతో పాటు సమాజం పట్ల బాధ్యతతో కూడిన వ్యక్తులుగా ఎదగాలి. ఎందుకంటే 'ఒక మంచి పౌరుడిగా మారడం' అనేది నేటి యువత ముందు ఉన్న గొప్ప లక్ష్యం." అన్నారు. కార్యక్రమంలో బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ సుధ



బద్వేల్ మేజర్ న్యూస్‌బద్వేల్ శాసన సభ్యురాలు డాక్టర్ సుధా తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాల యంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ సమావేశం నిర్వహించారు. సమావేశ కార్యక్రమం అనంతరం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో డాక్టర్ సుధా ఆధ్వర్యంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని బద్వేల్ జెడ్పిటిసి వంకెల చిన్న పోలిరెడ్డి, బద్వేల్ వైసిపి సీనియర్ నాయకులు పెద్ద పోలిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు అంబవరం వెంక టేశ్వర్ రెడ్డి, 21వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి ఓబుల్ రెడ్డి పుట్టాయపల్లి సర్పంచ్ వంకెల జయరామిరెడ్డి కలిసి బద్వేల్ మున్సిపాలిటీ మండల సమస్యల గురించి వివరించారు.

# పోరుమామిళ్లలో 7వ జిల్లాస్థాయి టైక్వాండో పోటీలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్లలో 7వ జిల్లా స్థాయి టైక్వాండో పోటీలు మాస్టర్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ (మలకత్తువ వద్ద) నందు బుధవారం నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి దాదాపు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో కూడా పాల్గొని కడప జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆయన కోరారు. మాస్టర్ నాయబ్ రసూల్ కు టైక్వాండో క్రీడ అభివృద్ధికి వైయస్సార్సీపి తరఫున సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారులు నాగార్జున రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త రమణారెడ్డి, వైస్ ఎంపీపీ భాష, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, కాశి నాయన మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, జిల్లా ఆర్గనైజేషనల్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ భాష, యూత్ లీడర్ చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, వార్డు మెంబర్ హుస్సేన్ పీరా, , మైనార్టీ సెల్ అధ్యక్షులు పొదిలి మస్తాన్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రక్తదానం చేసిన టిడిపి జిల్లా కార్యదర్శి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్ ఎన్టీఆర్ ట్రస్ట్ ఆద్వర్యములో కడపలో జరిగే మహానాడు సందర్భంగా పోరుమామిళ్ల మండలం రంగ సముద్రం పంచాయతీ ఇంచార్జ్ కడప జిల్లా టీడీపీ కార్యదర్శి సుబ్బారావు బుధవారం రక్తదానం చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతు మహానాడు 2వ రోజు సందర్భంగా రక్తదానం చేయడం సంతోషంగా ఉందన్నారు.అన్నీ దానాలలో కన్నా రక్తదానం గొప్పది అన్నారు. ప్రతి ఒక్కరం రక్తదానం చేస్తే ప్రాణాలను రక్షించిన వారు అవుతామని తెలిపారు. రక్తదానము చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమములో కార్యకర్తలు సీనియర్ టీడీపీ నాయకులు నీటి సంఘం చైర్మన్ రంగసముద్రం చెంద్రాయుడు పాల్గొన్నారు

# సైనిక పాఠశాలలకు ఎంపికైన విద్యార్థినులు



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని ఉన్న శ్రీ నేతాజీ హై స్కూల్ కు చెందిన విద్యార్థినులు శ్రీసాయి యశ్వంత్, జావిద్ అహ్మద్ లు అనే ఇద్దరు విద్యార్థులు గత నెల జరిగిన ఎంట్రన్స్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి సైనిక పాఠశాలల కు ఎంపికైనరని ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మహమ్మద్ భాష బుధవారం తెలియజేశారు. గత నెల నిర్వహించిన సైనిక పాఠశాల ఎంపిక ఎంట్రన్స్ లలో శ్రీ సాయి యశ్వంత్ 300 మార్కులు గాను 274 మార్కులు సాధించి, అన్నమయ్య జిల్లా కలిగిరి సైనిక పాఠశాలకు ఎంపికైనారు. జావిద్ అహ్మద్ అనే విద్యార్థి 300 మార్కులు గాను 253 మార్కులు సాధించి విజయ నగరం జిల్లా కోరుకొండ సైనిక పాఠశాలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. విద్యార్థులు ఎంపిక పట్ల ఆయా విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# మహానాడులో పామూరి బాలిరెడ్డి



కలసపాడు మేజర్ న్యూస్ కడపలో మూడు రోజులపాటు జరుగుతున్న తెలుగు దేశం పార్టీ మహానాడు కార్యక్రమానికి రెండవ రోజు జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు పామూరు బాలిరెడ్డి కలసపాడు వెంకటేశ్వరవైన్ షాపు యజమాని పాలకొలను రమణారెడ్డి నారాయణరెడ్డి చిన్న పుల్లారెడ్డి కందుల భూపాల్ రెడ్డి ప్రతాపరెడ్డి నంద్యాల రామయ్యతదితరులు పాల్గొన్నారు..ఈ సందర్బంగా తెదేపా ప్రముఖ నేతలను మంత్రులను కలవడం జరిగింది












డపలో జరుగుతున్న టిడిపి మహానాడు సభలోకేంద్ర క్యాబినెట్ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుని కలిసిన టిడిపి కడప పార్లమెంటు తెలుగు రైతు కార్యనిర్వకకార్యదర్శి ఈదుల జగన్ మోహన్ రెడ్డి
















## టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

కడప మేజర్‌న్యూస్ ప్రతినిధి :

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. టీడీపీ నాయకులంతా ఆయన్ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 30 ఏళ్ల నుంచి టీడీపీ అధ్యక్షుడిగా చంద్రబాబు ఉన్నారు. 1995లో చంద్రబాబు తొలిసారి తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవుతున్నారు. ప్రతి రెండేళ్లకోసారి టీడీపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. ఇందులో భాగంగా మహానాడులో చంద్రబాబును మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పార్టీ నాయకులు ఎన్నుకున్నారు. మహానాడు రెండవ రోజున పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి చంద్రబాబు నామినేషన్లను పలువురు నేతలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు పార్టీ నేతలంతా మద్ధతు తెలిపారు. దీంతో చంద్రబాబు నాయుడు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. చంద్రబాబును జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిటీ చైర్మన్ వర్ల రామయ్య మహానాడు వేదికపై ప్రకటించారు. చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టాక.. కడపతో కలుపుకుని ఇప్పటి వరకు 25 మహానాడులు నిర్వహించారు. కరోనా నేపథ్యంలో రెండేళ్లు జూమ్ ద్వారా మహానాడు నిర్వహించారు. ఇకపోతే ప్రతీ రెండేళ్లకోసారి పార్టీ అధినేత ఎన్నిక ప్రక్రియ ఉంటుంది. చంద్రబాబును 12వ సారి టీడీపీ అధినేతగా మహానాడు ఎన్నుకుంది. జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుతో వర్ల రామయ్య ప్రమాణం చేయించారు.

### సీనియర్ నేత వర్ల రామయ్యకు అరుదైన గౌరవం..

టీడీపీ సీనియర్ నాయకుడు వర్ల రామయ్యకు అరుదైన గౌరవం దక్కింది. పార్టీ అధినేత చంద్రబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. టీడీపీ ఎన్నికల కమిటీ అధ్యక్షుని హెూదాలో వర్ల రామయ్యకు ఈ అవకాశం దక్కింది. తనకు ఈ అవకాశం కల్పించినందుకు టీడీపీ అధినేత చంద్రబాబుకు వర్ల రామయ్య కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం ఎన్టీఆర్ ది

## అన్నకు తెలుగు తమ్ముళ్ల ఘన నివాళి



కడప రూరల్ మేజర్ న్యూస్: సినీ వినీలాకాశంలో ఒక వెలుగు వెలిగి, నటుడు నాయకుడైన ఎన్టీ రామారావు తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారని నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానపు రెడ్డి, శివ కొండారెడ్డి కొనియాడారు. ఎన్టీఆర్ 102 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం ఎన్ టి ఆర్ కూడలిలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, కొండాయపల్లి లో ఉన్న ఎన్టీఆర్ ఉగ్రహానికి కార్యకర్తలతో కలిసి క్షీరాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి, జై ఎన్టీఆర్, జై జై ఎన్టీఆర్ నినాదాలు చేస్తూ, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం1982 మార్చి 29 తెలుగుదేశం పార్టీని స్థాపించి, ఎనిమిది నెలల వ్యవధిలో అధికారం చేపట్టారని ఆయన గుర్తు చేశారు. కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి తెలుగు ప్రజల ఆకలి తీర్చారని, పక్కా గృహాలు మంజూరు చేసి గూడు కల్పించి, సగం ధరకే జనతా వస్త్రాలు అందించిన మహనీయుడు ఎన్టీఆర్ అని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు ద్వారా రాజకీయాల వైపు బీసీలను ప్రోత్సహించారని అన్నారు. బీసీల అభివృద్ధికి పాటుపడిన ఘనత ఆయనదే అన్నారు. రాయలసీమ దత్తపుత్రుడుగా చెప్పుకున్న ఎన్టీఆర్ సీమ అభివృద్ధికి ఆర్టిపిపిని తీసుకువచ్చి, రైతులకు సాగు నీరు, మద్రాసు కు తాగునీరు అందించే విధంగా తెలుగు గంగ ప్రాజెక్టులకు రూపకల్పన చేశారన్నారు. మహిళలు విద్యావంతులు గా తీర్చిదిద్దాలని పద్మావతి మహిళా తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి, విద్య వైపు మహిళలను విద్య వైపు ప్రోత్సహించారని చెప్పారు. గురుకులాల ఏర్పాటు, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు చేసి ప్రజలకు ఎంతో మేలు చేశారన్నారు. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ముస్లిం, మైనార్టీల ఆర్థిక అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రవి శంకర్ రెడ్డి, శివరాం, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ శ్రీకాంత్



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని బుధవారం ప్రభుత్వ విప్పు తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ, పొలిటికల్ చైర్మన్ కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీకాంత్ దర్శించుకున్నారు వీరికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆలయ మర్యాదలతో ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాధన అందజేశారు. అలాగే శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఫోటో కాలజ్ఞానం పుస్తకం అందజేశారు. ఆయన వెంట రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, చల్ల లక్ష్మీప్రసాద్, స్థానిక తెలుగుదేశం నాయకులు పూజ శివయ్య యాదవ్ ఉన్నారు.

# పేదల ఆకలి తీర్చేందుకు మలబార్ గ్రూప్ నిరంతరం కృషి

## కడప షోరూం హెడ్ లేసన్ సత్యన్

కడప టౌన్ మేజర్ న్యూస్ : మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కడప బ్రాంచ్, థనల్ సహకారంతో కలిసి ప్రతి రోజు 250 భోజనాలను అవసరమైన వారికి అందిస్తూ ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందని షోరూం హెడ్ లేసన్ సత్యన్ అన్నారు.ఈ విజయాన్ని పురస్కరించుకుని స్థానిక కోటిరెడ్డి సర్కిల్ లోని మలబార్ గోల్డ్ షోరూం ప్రాంగణంలో మేనేజ్మెంట్ బృందం పుడ్ డెలివరీ వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను విస్తరించడానికి మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పి.అహ్మద్ రూ.150 కోట్లు కేటాయించారని తెలిపారు. 'వరల్డ్ హంగర్ డే' సందర్భంగా భారతదేశం, జాంబియా దేశాల్లో ప్రతిరోజూ 70,000 భోజనాలు పంపిణీ చేయాలని నిర్ణయించిందన్నారు. తమ వార్షిక సి.ఎస్.ఆర్ బడ్జెట్‌లో 60 శాతం నిధులను, నిరుపేదల ఆకలి తీర్చుడం, పేదరికాన్ని నిర్మూలించడానికి ఉద్దేశించిన కార్యక్రమాల కోసం మలబార్ గ్రూప్ కేటాయించిందన్నారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి మంచి చేయాలనే మలబార్ గ్రూపు నిబద్ధతను బలోపేతం చేస్తుందని తెలిపారు.ఆరోగ్య సంరక్షణ, విద్య, ఆకలి తీర్చుడం, పేదరిక నిర్మూలన, మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ పేదలకు గృహ




నిర్మాణం వంటి అంశాల్లో తమ సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని వివరించారు. కడప నగరంలోని మలబార్ గోల్డ్ షోరూమ్ ఆధ్వర్యంలో గత సంవత్సర కాలంగా ప్రతిరోజు 250 మందికి యాజమాన్యం ఆదేశాల మేరకు అందించామని చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతానికి సహకరించిన షోరూం సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం మార్కెటింగ్ హెడ్ ఇషాక్ భాష, బ్రాంచి సిబ్బంది పాల్గొన్నారు

# ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి

## ఉపాధి హామీ ఏపిఓ లక్ష్మీనారాయణ ఈసీ ఇందిరా ప్రియాంక



దువ్వూరు, మేజర్ న్యూస్ : మండలంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల సంఖ్యను పెంచాలని మండల ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ, ఈసీ ఇందిరా ప్రియాంక లు పేర్కొన్నారు. బుధవారం వారికి ఎంపీడీవో సభా భవనంలో మండలంలోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో లక్ష్మీనారాయణ, ఈసి ఇందిరా ప్రియాంక లు మాట్లాడుతూ మండలంలో జరుగుతున్న ఉపాధి పనులకు కూలీల సంఖ్యను పెంచాలని, కూలీలకు రోజుకు 307 రూపాయలు కూలి పడేటట్లు పనులు కల్పించాలని తెలిపారు. కూలీలతో ఇంకుడు గుంతలు, వంటకాలువలు, పశువుల నీళ్ల తోటి నిర్మాణాలు, వెంటనే పూర్తి చేయించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మండలంలోని ఉపాధిహామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు

# ఎంఆర్ వాక్సిన్ స్పెషల్ డ్రైవ్ పరిశీలించిన డిఐఓ



చెన్నూరు మేజర్ న్యూస్: మండలంలోని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జరుగుతున్న ఎం అర్ వాక్సిన్(మీజిల్ రూబెల్లా టీకా) స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని (డిస్ట్రిక్ట్ ఇమినేజషన్ ఆఫీసర్) డిఐఓ డాక్టర్ ఉమా మహేశ్వర కుమార్ బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ప్రజలకు అందిస్తున్న టీకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అలాగే సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. చెన్నూరు 3వ సచివాలయ పరిధిలో జరుగుతున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించి టీకాలు ఇచ్చే ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మునిరెడ్డి,హెచ్ఈ లక్ష్మీదేవి,హెల్త్ సూపెర్వైజార్ సుబ్బ రామయ్య, రేభాక, ఏఎన్ఎం శైలజ,కళావతి, ఆశాలు రజిని,శాంతి పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం-2005 ప్రజల చేతిలో బ్రాయుధం

బద్వేల్ టౌన్ మెజర్ న్యూస్ బద్వేలు పట్టణంలోని మహబూబ్ నగర్ సచివాలయం లో బుధవారం సమాచార హక్కు చట్టం-2005 అవగాహన సదస్సు మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహా రెడ్డి ఆధ్వర్యాన నిర్వహించడమైనది.ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ పాలనలో పారదర్శకత, జవాబుదారితనం పెంచి అవినీతి నిర్మూలనకు భారత పార్లమెంట్ లో ఈ చట్టం 2005 లో ఆమోదం పొందిందని, ప్రజలు తమకు కావాల్సిన సమాచారం కొరకు ఆఫీసులల్లో అధికారుల చుట్టూ తిరగకుండా ఒక్క అర్జీ ద్వార 30 రోజులలో సమాచారం పొందవచ్చుని,ఈ చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధమని ప్రతి ఒక్కరూ ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాల్సి నదిగా పిలుపునిచ్చారు. సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బద్వేలు గురుమూర్తి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ కార్యాలయం లో సమాచార బోర్డులు,సెక్షన్ 4(1)%ఎ% తప్పనిసరిగా అధికారులు ఏర్పాటు చేసి చట్టం అమలుకు సహకరిం చాలని, ప్రజలు 6(1)ప్రకారం సమాచారం కొరకు ఆయా కార్యాల యాల్లో వున్న పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని, అందుకు మండల స్థాయి సమాచారానికి 5 రూపాయలు,జిల్లా స్థాయి సమాచారాన్ని 10 రూపాయల కోర్టు ఫీ స్టాంపు కాని పోస్టల్ ఆర్డర్ కానీ బ్యాంక్ డి.డి కాని అర్జీ పైన అంటించాలని, రేషన్ కార్డుదారులు రేషన్ కార్డు జిరాక్స్



కుడితే స్టాంపు వేయనవసరం లేదని, సమాచా రానికి ఒక్క పేజీకి 2 చెల్లించాలని, సి.డి,ప్లాఫీ రూపంలో కూడా సమాచారం పొందవచ్చుని, చట్టంలో వున్న అన్ని సెక్షన్ల గురించి తెలియ చేయడమైనది. అనంతరం రక్షణ వేదిక ప్రింట్ చేయించిన చట్టంసెక్షన్ల గురించిన సమాచార కరపత్రాలను, దరఖాస్తులను, అప్పీలు దరఖాస్తులను అందరికీ పంపిణి చేశారు. చివరిగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుక లో భాగంగా హాజరైన ప్రజలకు కమిషనర్ యోగా యొక్క ప్రాధాన్యతను తెలియచెప్పి అందరితో యోగా చేయించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ టి.పి.ఒ సతీష్ కుమార్,పి.పి.బి.ఒ నరసయ్య, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

KADAPA కడప జిల్లా

గురువారం 29 మే 2025

# మోడల్ డీఎస్సీకి అపూర్వ స్పందన



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ డీఎస్సీ పరీక్ష కు అభ్యర్థుల నుండి అపూర్వ స్పందన లభించిందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల.శివకుమార్ తెలిపారు.బుధవారం జిల్లా వ్యాప్తంగా కడప, ప్రొద్దుటూరు, బద్వేలు, జమ్మలమడుగు ప్రాంతాలలో నిర్వహించడం జరిగిందని కడపలో యుటిఎఫ్ భవన్ నందు,వెంకటసాయి కోచింగ్ సెంటర్ నందు పరీక్ష నిర్వహిం చడం జరిగింది. పరీక్షకు ముఖ్య అతిథిగా వచ్చిన యుటి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా ప్రశ్న పత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీరాజా మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిం చే మోడల్ ఎగ్జామ్ ప్రతి ఒక్క అభ్యర్థికి ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ప్రశ్నాపత్రం కూడా పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు గారు తయారు చేసిందని అన్నారు. భవిష్యత్‌లో బాగా చదివి ఉపాధ్యా య పోస్టులు సాధిం చాలని లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. అందరికి శుభాకాంక్షలు అన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరణాల. శివకుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన మోడల్ డీఎస్సీ విజయవంతంగా జరిగిందని అన్నారు. బివైఎఫ్ఐ నిరుద్యోగులు కలిసి అనేక పోరాటాలు సాధనతోనే డిఎస్‌సి సాధించామని అన్నారు.భవిష్యత్ లో నిరుద్యోగుల పక్షాన డివైఎఫ్ఐ నిరంతర పోరాటాలు సాగిస్తామని అన్నారు.అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలనే లక్ష్యంగా పోరాడుతున్నామని భవిష్యత్‌లో కూడా ఉద్యోగాల భర్తీ కోసం పోరాడాలని పోరాటంలో నిరుద్యోగ అభ్యర్థులు కలిసి రావాలని అన్నారు.

## ఆర్టీపీపీలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ సినీ నటుడు నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు బుధవారం ఆర్‌టిపిపి కాన్ఫరెన్స్ హాలులో జరిగాయి. ఆర్టిపిపి సీఈ వాసుదేవరావు మాజీ సీఎం ప్రముఖ సినీ నటుడు నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సందర్భంగా ప్రభుత్వం తరపున అన్ని శాఖల విభాగాలలో నంద మూరి తారక రామారావు జయంతి వేడుకలను నిర్వహించాలని ప్రభుత్వం జీవోజారీ చేసింది. అం దుకను గుణంగా నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను నిర్వహిం చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికిఅధికారులు ఎంప్లాయిస్ , కార్మికులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌ది మరణం లేని జననం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఎన్టీఆర్ ది మరణం లేని జననమని నందమూరి యువ సేవా సమితి అధ్యక్షులు గోమేధికమ్ సుదర్శన్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, నందమూరి తారకరామారావు 102 వ జయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక పొట్టిపాడు కూడలి నందు వున్న ఆయన విగ్రహానికి పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కడపలో జరుగుతున్న పసుపు పండుగ మహానాడుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమం లో నందమూరి యువ సేవా సమితి ఉపాధ్యక్షులు సిజె. వెంకట సుబ్బయ్య, తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వా హక కార్యదర్శి కూనపురి రామునాయుడు, నందమూరి యువసేవా సమితి కార్యదర్శులు గంగుల కృష్ణచైతన్యరెడ్డి, తాటి సుధాకర్ యాదవ్ లతో పాటు పలువురు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి/ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత



పులివెందుల మేజర్ న్యూస్ పులి వెందుల పట్టణం లోని పలు ప్రాంతాలలో బస్టాండ్‌లు, మార్కెట్‌లు జనసందోహం ప్రాంతాల యందు బుధవారం హెచ్ ఐ వి/ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ విభాగం ఆదేశాల మేరకు పులివెందుల ప్రాంత ఎయిడ్స్ నియంత్రణ విభాగం వారి ఆధ్వర్యంలో జానపద కళాకారుల చేత వీధి నాటక ప్రదర్శన చేయించడం జరిగింది. హెచ్ఐవి కేవలం 4 మార్గాల ద్వారా మాత్ర మే వస్తుంది అని 1.సురక్షితం కానీ లైంగిక సంబంధాల ద్వారా 2. కలుషిత సూదులు మరియు సిరంజిల ద్వారా 3. హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు 4. కలుషిత రక్త మార్పిడి ద్వారా అలాగే హెచ్ఐవి ఉన్న గర్భిణీ స్త్రీల నుండి పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కళాకారులు చాలా చక్కగా జానపద పాటల చేత వివరించారు అలాగే హెచ్ఐవి యాక్ట్ 2017 హెచ్ఐవి చట్టం గురించి వివరిం చారు హెచ్ఐవి గురించి ఎలాంటి సందేహం ఉన్న 1097 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి వివరాలను అడగొచ్చని జానపద కళాకారులు వివరించారు. కార్యక్రమంలో ఐసీటీసీ ఎస్ టీ ఐ కౌన్సిలర్‌లు వెంకటసుబ్బయ్య, బాదల్ వల్లి, సిడిఎస్ మేనేజర్ వల్లి, సిబ్బంది, కళాకారులు, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ గుర్తింపు రద్దు చేయాలి

## 300 నుండి 500 టోకెన్ ఫీజు వసూలు చేస్తున్న అవినీతి హాస్పిటల్స్

### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్ గుర్తింపు రద్దు చేయాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ తెలిపారు. పట్టణంలో ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హాస్పిటల్స్ కు వచ్చే పేషెంట్ దగ్గర నుంచి 300 నుండి 500 వరకు టోకెన్ ఫీజు వసూలు చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ హాస్పిటల్స్ లో గాని పార్కింగ్ ప్లేస్ కానీ పేషెంట్స్ వెయిటింగ్ చేసేదానికి వెయిటింగ్ హాల్ కానీ వాష్‌రూమ్స్ కూడా కొన్ని హాస్పిటల్స్ లో లేకపోవడం చాలా బాధాకరమన్నారు. అమాయక ప్రజలను మోసం చేయడంలో ప్రొద్దుటూరులోని ప్రైవేట్ హాస్పిటల్ పూర్తిగా నిమగ్నమైనాయని వారు తెలియజేశారు. మరికొన్ని హాస్పిటల్స్ లో ఎవరైనా ఆపదలో ఉన్న మనిషిని లోపలికి తీసుకోవడానికి స్ట్రక్చర్ కూడా లేకపోవడం చాలా బాధాకరమన్నారు. అదేవిధంగా ఫైర్ సేఫ్టీ హాస్పిటల్స్ లో ఎటువంటి బిఎస్సి నర్సింగ్ జి ఎన్ ఎం వంటి అర్హత కలిగిన విద్యార్థులు ఏ ఒక్క ప్రైవేట్ హాస్పిటల్లో లేకపోవడం ప్రైవేట్ హాస్పిటల్స్ కు అవమానమని విమర్శించారు, క్వాలిఫైడ్ స్టాఫ్ ను పెట్టుకుంటే వారికి ఎక్కువ జీతాలు ఇవ్వాల్సిగా ఉంటుందని ఏమి చదవని ట్రైనింగ్ తీసుకున్న వారిని హాస్పిటల్స్ లో ఉంచుకొని తక్కువ జీతాలతో సరిపెడుతూ నిబంధనలు తుంగలో తొక్కుతూ లక్షల రూపాయలు వారి అకౌంట్లో జమ చేసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సిటీ స్కానింగ్ సెంటర్లు ఈరోజు ఎటువంటి నోటీసు బోర్డులో ఫీజులు వివరాలు పెట్టకుండా వారి ఇష్టానుసారంగా 5000 నుండి 10000 రాబడుతూ ప్రజల సొమ్మును దోచుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూలి నాలి చేసుకున్న ప్రజలు ఇంత అమౌంట్ కట్టవలసి వస్తే వారు ఏ విధంగా అమౌంట్ చెల్లిస్తారని వారు తెలియజేశారు. ప్రైవేట్ హాస్పిటల్స్ లో క్వాలిఫైడ్ స్టాఫ్ లేకుండా పార్కింగ్ ప్లేస్ లేకుండా ఫైర్ సేఫ్టీ లేకుండా కనీస స్ట్రక్చర్ లేకుండా అపార్ట్మెంట్లలో షాపింగ్ కాంప్లెక్స్ లలో ఇండ్లలో ఆర్ఎంపీ డాక్టర్లు కూడా ఎంబిబిఎస్ డాక్టర్ల మాదిరి వైద్యం నిర్వహిస్తున్న ప్రొద్దుటూరు పట్టణంలోని హాస్పిటల్స్ పై జిల్లా డిఎంహెచ్ఓ, జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని ఇటువంటి అవినీతి అక్రమాల హాస్పిటల్ ను గుర్తింపు రద్దు చేయాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా తెలిపారు.

## డివైఎఫ్ఐ మోడల్ డీఎస్సీ అభ్యర్థులకు ప్రయోజనకరం



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ డీఎస్సీ పరీక్ష అభ్యర్థులకు ప్రయోజనకరమని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారా యణ సుజన్ కోచింగ్ సెంటర్ అధినేత సృజన్ తెలిపారు. బుధవారం మోడల్ డిఎస్సి ఎగ్జామ్ ను స్థానిక నెహ్రూ రోడ్డు లోని సృజన్ కోచింగ్ సెంటర్‌లో నిర్వహించగా ప్రశ్నా పత్రాన్ని ప్రశ్నాపత్రాన్ని వారు విడుదల చేశా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డివైఎఫ్ఐ యువజన సంఘం నిరంతరం నిరుద్యోగ సమస్యల కోసం పోరాడుతుందని పోరాటాలే కాకుండా ఇటువంటి కాంపిటీటివ్ పరీక్షలు నిర్వహించడం అభినందించదగ్గ విష యం అన్నారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మోడల్ డీఎస్సీ ప్రశ్నాపత్రం భవిష్యత్తులో అందరికీ ఉపయోగ పడే విధం గా ఉంటుందని రేపు డిఎస్సి రాయబోయే అభ్యర్థులు బాగా చదివి ఉద్యోగాలు సాధిం చాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మేరీ కుమార్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## యోగ సాధన చేయడం అవసరం

### ఇంచార్జి ఎంపీడీవో హరికృష్ణ యాదవ్



దువ్వూరు, మేజర్ న్యూస్ : ఆరోగ్య పరిరక్షణను పెంపొందించుకునేందుకు ప్రతి ఒక్కరి దైనం దిన జీవితంలో యోగా భాగం కావాలని ఇంచార్జి ఎంపీడీవో హరికృష్ణ యాదవ్, పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో మండల ఎంపీడీవో హరికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగాంధ్ర మెగా యోగ ఆస నాల కార్యక్రమంలో ఎంపీడీఓ పాల్గొని అందరితో సామూహికంగా యోగ ఆసనాలు వేశారు. అయన మాట్లాడుతూ వీరబల్లి మండలంలో ఇంత ఆహ్లాద కరంగా యోగా కార్యక్రమాలు ఏర్పాటు చేసిన మండల యంత్రాంగం బృందానికి అందరికీ ముందుగా ప్రత్యేకంగా అభినం దనలు, ధన్యవాదాలు తెలియచేసారు. మనిషికి ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండాలంటే రోజూ ఒక యాపిల్ తీసుకుంటే డాక్టర్ కు దూరంగా ఉంటారని మా చిన్నప్పుడు టీచర్లు, వైద్యులు చెప్పేవారు. నేటి ఆధునిక కాలంలో ఉన్న ఆహారపు అలవాట్లకు ప్రతి ఒక్కరికి ఏదో ఒక కరికులం ఆక్టివిటీ తప్పనిసరిగా ఉండాలిఅన్నారు. యోగా వల్ల శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక వికాసం కలుగుతుం దని, ఎన్నో జబ్బులు తగ్గుతాయని నిరంతరం వ్యాయామం చేయడం చాలా మంచిదన్నారు.ప్రతిరోజు ఉదయం వాకింగ్ లేదా యోగసాధన చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ తిరుమల రావు, పిఈటి మాస్టర్ మోహన్, ఎంపీడీవో సీనియర్ అసిస్టెంట్ రమణారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# వ్యక్తిగత శరీర పరిశుభ్రత అవసరం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని చిలమకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అంగన్వాడి చిలమకూరు 1,2 అంగన్వాడి కేంద్రలల్లో బుధవారం ఋతుక్రమం ఆరోగ్యము - శరీర పరిశుభ్రత అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ నాగముణి రెడ్డి మాట్లాడుతూ రుతు క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,నాపు కిన్స్ ఉపయోగం, శరీర పరిశుభ్రత వివాహ వయస్సు లింగ సమానత్వం సమతుల్య ఆహారం గురించి వివరిస్తూ రుతుక్రమం ఆరోగ్యం పరిశుభ్రత దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త పుల్లమ్మ సుహాసిని ఆశ కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు పలువురు మహిళలు,గర్భిణీ స్త్రీలు, కౌమార బాలికలు పాల్గొన్నారు.

# భాగవత పండితులకు కళాకారులకు పింఛన్ మంజూరు చేయించండి

## శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌కు వినతిపత్రం అందజేత

సింహాద్రిపురం మేజర్ న్యూస్ ఆధ్యాత్మిక ప్రవచనాలను భోదిస్తున్న భాగవతులకు పింఛన్ కొరకు రాయలసీమ ప్రాంతంలో ఆధ్యాత్మిక ప్రవచనాలను బోధిస్తున్న భాగవతులను గుర్తించి వారికి సామాజిక భద్రతా పథకం కింద పింఛన్ ప్రముఖ పుణ్యక్షేత్రాలకు నేరుగా ధర్శనభాగ్యం అందజేయాలని భాగవత పండితులు పులివెందులలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో శాసనసభ్యులు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌కు భాగవత పండితులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా భాగవతా పండితులు మాట్లాడుతూ రాయలసీమ పరిధిలో మొత్తం 22 భాగవత భక్త సమాజములు ఉన్నాయి. ఇందులో 5000మంది భాగవతులు ఆధ్యాత్మిక ప్రవచనాలను వల్లిస్తున్నారు. భాగవతం, రామాయణం, మహాభారతం, భగవత్ గీత పఠనం వీరి నిత్యకృత్యం అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలు అలవర్చుకోవాలని, వారిని భక్తి మార్గంలో చైతన్యం నింపేందుకు కృషి చేస్తుంటారు. దీనివలన గ్రామాలలో సమైక్యత, ప్రశాంతత కోసం కృషిచేస్తున్నారు. యువకులు, మహిళలు, వృద్ధులు నేటి నాగరిక సమాజంలో హిందూ సంస్కృతి సంప్రదాయాలు సన్నగిల్లకుండా భాగవతం, రామాయణం, మహాభారతం, భగవత్ గీత పఠనం ద్వారా అందరిని చైతన్యపరచడం భాగవతుల ప్రధాన లక్ష్యం. ఇందులో భాగంగా చాలామంది కొన్ని ఘట్టాలలో ప్రావిన్యం పొందినవారు అనర్గళంగా చూడకుండా పఠనం చేసేవారు చాలామంది ఉన్నారు. అందుకని



సమాజహితం కోసం కృషిచేస్తున్న భాగవతులకు కళాకారుల కింద పింఛన్ అందజేస్తే బాగుంటుందని ఆ దిశగా మీరు చొరవ చూపాలని కోరుచున్నాము. మారుమూల గ్రామలలో భాగవతపఠనం చేస్తూ ప్రజల ఐక్యతకోరకు పాటుపడుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో భాగవత పండితులు రాయలసీమ భాగవత భక్త సమాజ సమైఖ్య కన్వీనర్ యాగంటి బాల కృష్ణా, రెడ్డి, కార్యదర్శి రంగనాథ్ , సీనియర్ భాగవత పండితులు రమణారెడ్డి, రామకృష్ణా రెడ్డి, నరసింహ రెడ్డి , రామంజులరెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి, గంగిరెడ్డి, మారుతి, గౌరిన్నాతురెడ్డి, సుప్రజ, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

# అపోహలు వీడి... రీ సర్వే కొలతలకు సహకరించండి

ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో జరుగుతున్న రీ సర్వే కొలతలు వల్ల పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని , ప్రజలందరూ అపోహలు వీడి సర్వే కొలతలకు సహకరించాలని ఎర్రగుంట్ల మున్సిపల్ కమిషనర్ శేష ఫణి కోరారు బుధవారం ఆయన తన మున్సిపల్ ఛాంబర్‌లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూచించిన మేరకు ఎర్రగుంట్ల పట్టణంలో ఉన్న 11వేల కుటుంబాల ఇండ్ల రీ సర్వే చేపడుతున్నామ న్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఆన్లైన్లో ఉన్న రికార్డులు ప్రకారం ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఉన్న ఇంటి రికార్డుల కొలతలు సమానంగా ఉన్నాయా, లేవా అనే తెలుసుకొని వ్యత్యాసం ఉన్న ఇంటి కొలతలు మాత్రమే సర్వే చేస్తున్నామన్నారు. ప్రస్తుతం మున్సిపల్ పరిధిలో ఉన్న రికార్డుల ప్రకారం క్షేత్రస్థాయి లో ఉన్న రికార్డులు చాలా వ్యత్యాసం ఉన్నాయన్నారు . అందుకే ఈ సర్వే కొలతలు చేపట్టినట్లు



ఆయన తెలియజేశారు కొలతల వల్ల ప్రజకు ఎలాంటి పన్నులు కూడా పెరగాన్నారు. రికార్డులు సరి చేసుకోవడానికి, ఈ రీసర్వే ను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు అపోహలు వీడి ఇండ్ల వద్దకు వస్తున్న మున్సిపల్ ఉద్యోగులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# మహిళల ఆరోగ్యం కోసం అంతర్జాతీయ కార్యచరణ దినోత్సవం

## డిప్యూటీ డెమో రమణమ్మ

పులివెందుల మేజర్ న్యూస్ మే నెల 28 వతేది అంతర్జాతీయ మహిళ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రము నగిరిగుట్ట పరిధిలోని సచివాలయం నందు డిప్యూటీ డెమో రమణమ్మ ఆధ్వర్యంలోమహిళల ఆరోగ్యం కోసం అంతర్జాతీయ కార్యచరణ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమ జీవితాంతం ఎదుర్కొనే ప్రత్యేకమైన ఆరోగ్య సవాళ్లను హై లైట్ చేయడానికి జాతీయ మహిళ ఆరోగ్య దినోత్సవం ఒక ప్రపంచ వేదికగా పనిచేస్తుంది. మహిళల ఆరోగ్యం, హక్కులు, మరియు గౌరవానికి ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రపంచవ్యాప్త పిలుపు. పునరుత్పత్తి సంరక్షణ, మానసిక ఆరోగ్యం క్యాన్సర్ నివారణ, మరియు హృదయ సంబంధ ఆరోగ్యం వంటి కీలక రంగాలపై దృష్టి సారించడం ద్వారా, తల్లి మరియు నవజాత శిశువుల ఆరోగ్యంపై దృష్టి సారించి నివారించ తగిన మరణాలను అంతం చేయడానికి ఈ వేదికఉపయోగపడుతుంది ఇందులో భాగంగా రుతుక్రమ పరిశుభ్రత గురించి తెలియజేశారు, పీరియడ్స్ అనేవి సాధారణ శారీరక ప్రక్రియ, ఆడవారికి సాధారణంగా 10-14 సంవత్సరాలు మొదలై45-49 సంవత్సరాల లో ఆగిపోతుంది. పీరియడ్స్ టైం లో వారు నచ్చిన పని



చేయవచ్చు, వారిని దగ్గరకు తీసుకుని మానసిక దృఢత్వం పెంపొందించాలి, మరియు కాలేజీకి వెళ్లేలా అక్కడ అందుబాటులో ఉండే సానిటరీ నాప్కిన్సు మరియు, ఐ ఎఫ్ ఏ మాత్రలు తీసుకునే విధంగా ప్రోత్సహించాలి. టి శుభ్రత పాటిస్తే ఆనందం అవుతుంది మన సొంతం ఈ సమావేశంలో డాక్టర్ స్నేహ, ఆరోగ్య కార్యకర్తలు చిన్నమ్మ, సంపూర్ణ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# దోమకాటు - ఆరోగ్యానికి చేటు

## వైద్యాధికారి డాక్టర్ : అయేష



సింహాద్రిపురం మేజర్ న్యూస్ పులివెందుల సబ్ యూనిట్ పరిధిలోని బిదినంచెర్లలో వైద్యాధికారి డాక్టర్ అయేష ఆధ్వర్యంలో "సీజనల్ వ్యాధులపై అవగాహన - ఫ్రైడే డ్రైడే ప్రాముఖ్యత"పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలకు దోమల వల్ల వ్యాపించే వ్యాధుల గురించి, వాటి నివారణ చర్యలపై వివరంగా తెలియజేయడం జరిగింది. ప్రతి శుక్రవారం నిర్వహించే "ఫ్రైడే డ్రైడే" కార్యక్రమం ద్వారా ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలియజేశారు.కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ సిద్ధయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి సుకుమార్, పి.హెచ్.ఎన్.పద్మావతి, సూపర్ వైజర్.లక్ష్మీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు జాతికి వెలుగు సురవరం ప్రతాపరెడ్డి

## లెక్కల కొండారెడ్డి

కడప టౌన్ మేజర్ న్యూస్ బీ- తెలుగు భాషా సాహిత్య సాంస్కృతిక పునరుజ్జీవనానికి అహర్నిశలు కృషిచేసిన సురవరం ప్రతాపరెడ్డి తెలుగు జాతికి వెలుగని కడప రెడ్డి సేవా సమితి ప్రధాన కార్యదర్శి లెక్కల కొండారెడ్డి అన్నారు. బుధవారం కడప రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక కడప రెడ్డి సేవా సమితి ప్రాంగణంలో సురవరం ప్రతాపరెడ్డి 130వ జయంతిని ఘనంగా నిర్వహించారు. మొదట ప్రతాపరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సురవరం వారు హైదరాబాద్ రాష్ట్ర శాసనసభ్యులుగా ఉండి అన్ని రంగాల్లో ఆంధ్రులు అగ్రగాములుగా ఉండాలని తపించారని, ఆ మహనీయుని జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.నేడు ఆయనను స్మరించుకోవడం ఆయన పట్ల మనకున్న భక్తి గౌరవాలను ప్రకటించుకోవ డమేనన్నారు. అధ్యక్షులు డాక్టర్ కుప్పిరెడ్డి నాగిరెడ్డి ప్రసంగిస్తూ ప్రతాపరెడ్డి తన జీవిత సరస్వాన్ని తెలుగు జాతికి అంకితం చేసిన త్యాగశీలని, ప్రతిఫలాపేక్ష ఎరుగని మానవతా మూర్తి న్నారు.ఇలాంటి వారు తరానికి ఒక్కరున్నా తెలుగు జాతి ధన్యమవుతుందన్నారు. వైయస్సార్ జిల్లా రచయితల సంఘం



అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ, పత్రికా సంపాదకుడిగా, పరిశోధనా దక్షునిగా, చరిత్రకారునిగా, రాజకీయవేత్తగా,ఉత్తమ కథకునిగా, నాటక కర్తగా, కవిగా, వక్తగా,సంఘ సేవకునిగా, దేశభక్తునిగా, జాతీయోద్యమ నాయకునిగా సురవరం బహుముఖ ప్రజ్ఞాశాలన్నారు. ఆయన రాసిన 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' తెలుగు వారి భాషా, సంస్కృ తి,ఆచార వ్యవహారాలకు అద్దం పడుతుందన్నారు. డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరా చారి ప్రసంగిస్తూ సురవరం రాసిన హైందవ ధర్మ వీరులు, మొగలా యి కథలు, హిందువుల పండుగలు, రామాయణ రహస్యాలు, గోల్కొండ కవుల సంచిక రచనలు ,సహస్రాధిక వ్యాసాలు రాశార న్నారు. కార్యక్రమంలో విశ్వనాథ్ రెడ్డి, రెడ్డి సేవా సమితి హాస్టల్ విద్యార్థినులు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ ఆదర్శ ప్రాయం, స్ఫూర్తి దాయకం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా అధికారులు లతో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102 జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన గావించి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని ప్రతి ఏటా మే, 28 న ప్రభుత్వ పరంగా నిర్వహించుకోవడం, ఆ మహానుభావుని స్మరించుకోవడం ఎంతో సంతోషం కరమైన విషయమని అన్నారు. నందమూరి తారక రామారావు జీవితం తెలుగు ప్రజలతో ముడిపడి ఉందన్నారు. ఆయన సినిమా యాక్టర్ గానే కాకుండా అన్ని రంగాలలో, అన్ని అంశాలలో రాణించారన్నారు. ఆయన క్రమశిక్షణ తో ఉండేవారని, ఆయన క్రమశిక్షణ అందరికి ఆదర్శం కావాలని అన్నారు. ఆయన విధివిధానాలను ఖచ్చితంగా పాటించే వారని రాబోయే తరాల వారికి స్ఫూర్తిదాయకం అన్నారు. ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో పరిపాలనలో అనేక సంస్కరణలు అమలు చేసారని అన్నారు. ప్రజల వద్దకు పాలన, గ్రామ రెవెన్యూ వ్యవస్థ, మహిళలకు 33 శాతం రిజర్వేషన్, పేదలు పేదరికం నుండి బయట పడే విధంగా రూ. 2/- లకే కే.జి. బియ్యం పథకం అమలు చేయడం జరిగిందన్నారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారని అన్నారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం, పేదవారి గుండెల్లో చెరగని జ్ఞాపకం, బడుగువర్గాల ధైర్యం అని అన్నారు. రాజకీయాలకు కొత్త నిర్వచనం తెచ్చింది ఎన్టీఆరే. రాజకీయం అంటే పెత్తందారీ విధానం కాదు.. పేదల జీవితాలను మార్చి చూపడమని ఆయన ఆచరణలో చూపించారన్నారు. అనతి కాలంలోనే ప్రభుత్వాన్ని స్థాపించి, అధికారంలోకి తీసుకురావడం ప్రపంచంలో ఒక్క ఎన్టీఆర్ కే సాధ్యమైందని చెప్పారు. ఒకప్పుడు మనల్ని మదరాసీ అనేవారు. తెలుగువారికి ఒక గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్ అని అన్నారు. సంక్షేమానికి కొత్త అర్ధం చెప్పారన్నారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించారన్నారు. సంస్కరణలకు నాంది పలికారు. ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులని చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. దేశ చరిత్రల్లో రాజకీయాలకు కొత్తరూపు ఇచ్చారన్నారు. రాజకీయాల్లోకి చదువుకున్న వారిని తీసుకొచ్చారు. మనలానే ఎన్టీఆర్ కూడా సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి పనిచేసి అంచెలంచెలుగా ఎదిగారన్నారు. క్రమశిక్షణతో జీవించారని, ఒక రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి సినీ వినీలాకాశంలో వెలుగొందారని, రాముడు ఎలా ఉంటాడో మనకు తెలీదు మనకు రాముడు, శ్రీకృష్ణుడు అంటే ఎన్టీఆరే అని అన్నారు. ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిహక్కు కల్పించారు. రాజకీయాల్లో రాణించాలని మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. దేశంలో మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లకు పునాది వేసింది ఎన్టీఆరే అన్నారు . ఆడబిడ్డలు చదువుకోవాలని మహిళా విశ్వవిద్యాలయం పెట్టారు. కర్షక, కార్మిక, మైనారిటీ సోదరులకు సంక్షేమం అందించారు. పేదరికం పూర్తిగా నిర్మూలించాలనేది ఎన్టీఆర్ కల అన్నారు. ఆయన నిబద్ధతతో కూడిన జీవితాన్ని జీవించారని అన్నారు. ఇందులో మనం కొన్ని అయిన ఆచరించాలని అన్నారు. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం జరుగుతోందని అన్నారు. ఆయన ఒక సక్సెస్ ఫుల్ వ్యక్తి అని అన్నారు. సినిమా యాక్టర్ గానే కాకుండా మంచి ముఖ్యమంత్రి గా, పరిపాలన దక్షకుడిగా అనేక సంస్కరణలు తెచ్చారని అన్నారు. సాధారణ కుటుంబం నుండి వచ్చి ఎంతో ఎత్తుకు ఎడిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, వ్యవసాయ శాఖ జెడి నాగేశ్వరరావు, డిసిఎంహెచ్ హిమదేవి, అగ్నిమాపక శాఖ అధికారి ధర్మారావు, మెప్మా పిడి కిరణ్, స్టెప్ సీఈవో సాయి గ్రెస్ తదితర శాఖల అధికారులు,

# ఋతుక్రమంలో ఆరోగ్యంపై మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన



**చాపాడు, మేజర్‌న్యూస్ :** ఋతుక్రమం ఆరోగ్యం మరియు పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా బుధవారం చాపాడు మండల పరిధిలోని చాపాడు, నక్కలదిన్నె పబ్లిక్ హెల్త్ సెంటర్ లలో డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ కావ్య మాధురి, డాక్టర్ ఓబులేసుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఋతుస్రావం గురించిన నిశ్శబ్దాన్ని ఛేదించేందుకు మరియు మెరుగైన ఋతు పరిశుభ్రత గురించి మరింత అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం మే 28తేదిన ఋతుక్రమము పరిశుభ్రత దినోత్సవాన్ని జరుపుకుంటారని. ఇది ప్రతి స్త్రీ తన ఋతుచక్రంలో ఎదుర్కొంటున్న సవాళ్లపై సార్వత్రిక దృష్టిని ఆకర్షిస్తుందని మరియు మెరుగైన మద్దతు కోసం సమిష్టి చర్య తీసుకోవడానికి వారిని ప్రోత్సహిస్తుందన్నారు. ఈ దినోత్సవం ప్రభుత్వాలు, సంస్థలు మరియు వ్యక్తులు ఋతు పరిశుభ్రత మౌలిక సదుపాయాలు, విద్య మరియు ఉత్పత్తి ప్రాప్యతలో దృష్టి పెట్టాలని పిలుపునిస్తుంది. అలా చేయడం ద్వారా, అన్ని సమాజాలలో మహిళలను శక్తివంతం చేయడం మరియు మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వైపు మనం గణనీయమైన చర్యలు తీసుకోవచ్చని అలాగే మహిళలకు నెలసరి ఋతుక్రమం సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత గురించి, మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య,సూపర్ వైజర్ టి.ప్రసాద్ ఫార్మసీ అధికారి సుభాషిణి, స్టాఫ్ నర్స్ శిల్ప, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతీ, ఏఎన్ యం లు సుజాత,శాంత కుమారి, అరుంధతి ,యం ఎల్ హెచ్ పి కీర్తి, ఆశాలు పోతులూరమ్మ, మరియు మహిళలు పాల్గొన్నారు.

# రైలు కింద పడి యువకుడు మృతి



**ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్:**
ఎర్రగుంట్ల రైల్వే స్టేషన్ పరిధిలో ఓ యువకుడు రైలు కింద పడి మృతి చెందినట్లు ఎర్రగుంట్ల రైల్వే పోలీసులు బుధవారం తెలిపారు. వారు తెలిపిన వివరాలు మేరకు కొండాపురం మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన రామసుబ్బయ్య ( 22) రైలు కిందపడి మృతి చేందినట్లు వారు తెలిపారు. మృత్తికి గల కారణం తెలియవలసి ఉందని రైల్వే పోలీస్ తెలియజేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు

# స్కూల్ అసిస్టెంట్ సీనియారిటీ లిస్ట్ విడుదల

**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రస్తుతానికి శ్రీకాకుళం, ప్రకాశం, కడప, కృష్ణా జిల్లాలకు సంబంధించి స్కూల్ అసిస్టెంట్ సీనియారిటీ లిస్టులు విడుదలయ్యాయి. సంబంధిత జిల్లాల ఉపాధ్యాయులు తగిన విధంగా తమ సీనియారిటీ స్థితిని పరిశీలించగలరు. లిస్టులు పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలుంటే, నిర్ణీత గడువు లోపు సంబంధిత అధికారులకు తెలియజేయవలసిందిగా విజ్ఞప్తి... మరిన్ని వివరాల కోసం సంబంధిత డిఇఓ కార్యాలయాన్ని సంప్రదించగలరు.









# ఎన్టీఆర్ చిరస్మరణీయుడు



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ చిరస్మరణీయుడని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి అన్నారు. బుధవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా కడప వేదికగా జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో భాగంగా 2వ రోజు ప్రతినిధుల సభలో ఆయన, ప్రొద్దుటూరు పరిశీలకులు ప్రసాద్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి, యువ నాయకుడు బచ్చల వీరప్రతాప్, నాయకులు చీమల రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర, శ్రీను, చిట్టె వీరప్రతాప్ తదితరులతో కలిసి పాల్గొన్నారు.

# రక్తదానం చేయించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక బాలాజీ హాస్పిటల్ నందు అపెండిసైటిస్, ఆపరేషన్ కోసం మౌనిక అనే మహిళ చికిత్స పొందుతూ రక్తం తక్కువగా ఉండటంతో బి పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా వారు మే ఐ హెల్ప్‌యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యుడు జె. అశోక్ కుమార్ చేత బి పాజిటివ్ రక్తదానం చేయించారు. జె.అశోక్ కుమార్ ఇప్పటికీ 31 సార్లు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో కృపా అగ్ని షారోన్ ట్రస్టు సభ్యులు సుమన్ బాబు, మైఖేల్ బాబు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగ

## యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా మండలాలలో యోగా శిక్షణా తరగతులు



కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ : సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగాసనాలు అలవర్చుకోవాలని యోగా శిక్షకులు పేర్కొన్నారు. బుధవారం యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలలో యోగ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ నెల 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర 2025 ప్రాముఖ్యతపై రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిల్లాలో వివిధ మండలాలు గ్రామాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి.ప్రజలందరూ యోగా ఆవశ్యకతను తెలుసుకునేలా అవగాహన కల్పించారు. యోగాసనాలు వేయటం వల్ల కలుగు ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. యోగ వల్ల శరీరం దృఢంగా మారడంతో పాటు మానసిక వికాసం వెల్లివిరుస్తుందని ఎన్నో జబ్బులు తగ్గుతాయని నిరంతరం వ్యాయామం చేయడం చాలా మంచిదని యోగా శిక్షకులు పేర్కొన్నారు.అలాగే వివిధ మండలాల్లోని పాఠశాల విద్యార్థులకు యోగ పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆరుబయట ప్రాంగణాల్లో సూర్య నమస్కారాలు యోగ ఆసనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, యోగా శిక్షకులు, ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ అభివృద్ధి గురించి ఒక్క మాట కూడా లేదు

## ఆత్మస్తుతి పరనింద తప్ప మహానాడు లో ఏం లేవు - జగన్ జిల్లాలో మహానాడు అంటు పైశాచిక ఆనందం వచ్చే ఎన్నికల్లో మీ స్థానంతో సహా ఓటమి తప్పదు - మహానాడు పై మండిపడ్డ ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ కడప జిల్లాలో మహానాడు పై రాష్ట్ర ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రాయలసీమ అభివృద్ధి గురించి ఒక్క మాట కూడా లేదు.ఆత్మస్తుతి పరనింద తప్ప మహానాడు లో ఏం లేవు. వందల కోట్లు ఖర్చు చేసి బారీ సెట్టింగ్ లు వేసి భజన చేసుకున్నారు. జగన్ జిల్లాలో మహానాడు అంటు పైశాచిక ఆనందం పొందారని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి మండిపడ్డారు ఈ సందర్భంగా బుధవారం జగన్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీరు చేసిన దుష్ప్రచారం అందరికీ తెలుసు.,బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పేరు హామీలు ఇచ్చారు.అన్నీ హామీలకు హ్యాండ్ ఇచ్చారు చంద్రబాబు, వచ్చే ఎన్నికల్లో మీ స్థానంతో సహా ఓటమి తప్పదు.ఒక్క పథకం కూడా అమల్లోకి రాలేదు.కూటమి ప్రభుత్వం పై ఆరు నెలలకే ప్రజల్లో అసంతృప్తి మొదలైంది, కూటమి నేతలు రోజులు లెక్క పెట్టుకోండి, టైం వచ్చినప్పుడు ప్రజలు దెబ్బ కోలుకోలేని దెబ్బ కొడతారు. రాజశేఖరరెడ్డి విగ్రహాల చుట్టు జెండాలు, తోరణాలు కట్టారు. అభ్యంతరకర రీతిలో వైయస్ విగ్రహాల చుట్టు జెండాలు కట్టి ప్రజల మనోభావాలు దెబ్బతీశారు.ఈ ప్రాంత ప్రజల ఎమోషన్ వైయస్సార్. వైయస్ విగ్రహాలకు టిడిపి తోరణాలు కట్టడం సభ్యత కాదు, కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని టిడిపి చెబుతోంది..పోలీసులను అడ్డం పెట్టుకొని కక్ష సాధింపులకు పాల్పడుతూ..దద్దమ్మ రాజకీయం చేస్తున్నారు..మేం కక్ష సాధింపు రాజకీయం చేసి ఉంటే మీ పరిస్థితి వేరే విధంగా ఉండేది,మాకు తగిలిన దెబ్బ మరిచిపోం, రాజశేఖరరెడ్డి ని అగౌరవ పరుస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కవ్వింపు చర్యలకు దూరంగా ఉండాలని మా కార్యకర్తలకు తెలిపాం..మేము ఎన్టీఆర్ ను అగౌరవ పరచలేదు, చేసిన తప్పులు ఇప్పటికైనా తెలుసుకోండి,పులివెందుల లో వైయస్ విగ్రహాలు చుట్టు కట్టిన తోరణాలు తొలగించాలని అధికారులకు తెలిపాం.. ఇప్పటి వరకు అధికారులు స్పందించలేదు. జిల్లా ఎస్పీ, పులివెందుల డియస్పీ కి తెలిపాం.ఇప్పటి వరకు పోలీసులు స్పందించలేదు.కావాలనే రెచ్చగొట్టే విధంగా వైయస్ ను అగౌరవ పరిచే విధంగా తొరణాలు కట్టారు. అతి తొందరలోనే మీకు బుద్ది చెప్పే రోజులు దగ్గర పడుతున్నాయని టిడిపి నాయకులకు హితులిక ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్ కోడి రమణ, పార్నపల్లి కిషోర్, మున్సిపల్ కో ఆప్షన్ దాసరి చంద్రమౌళి, నల్లపరెడ్డిపల్లి బలరామిరెడ్డి, పులివెందుల నియోజకవర్గ వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు తరలి వెళ్లిన పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం కడపలో జరిగిన పసుపు పండగ మహానాడు కార్యక్రమానికి రెండవరోజు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులపాటు కడపలో జరుగు తున్న మహానాడు కార్యక్రమానికి లక్షలాది మంది జనాలుతరలివస్తున్నా రన్నారు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టేందుకు అనుసరిం చాల్సిన వ్యూహాలపై మహానాడు వేదికగా చర్చించనున్నట్లు పేర్కొన్నారు. 23,000 మంది పార్టీ ప్రతినిధుల సభలో సంస్థాగత నిర్మాణం, విధి విధానాలు, సిద్ధాంతాలు, భవిష్యత్తు కార్య చరణ పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, సీనియర్ నాయకులు దిశ నిర్దేశాలు ఇవ్వారన్నారు. అనంతరం ఎన్నారై సాధికార సంబంధాల శాఖమంత్రి కొండపల్లి శ్రీనివాస్ ను మర్యాదపూ ర్వకంగా కలవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల నుండి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బద్వేల్ పురపాలక సంఘం నందు యన్.టి.ఆర్ జయంతి వేడుకలు..!

## బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి



బద్వేల్, మేజర్‌న్యూస్: బద్వేల్ పురపాలక కార్యాలయం నందు యన్.టి.ఆర్.జయంతి సందర్భంగా బుధవారం మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకుఒక్క రూపాయికి రేషన్ బియ్యం పేద ప్రజలకు గృహ నిర్మాణ పథకాలు అదేవిధంగా పట్టాల పంపిణీ ఆయన పదవిలో ఉన్నంతవరకు పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. అటువంటి వ్యక్తి కి జన్మదిన వేడుకలు జరుపుకోవ్వడం సంతోషదాయమన్నారు, అదేవిధంగా ఆయన ప్రజలకు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యం పదిలం

## ఎంపిడిఓ కుళాయమ్మ



వేంపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి రోజూ యోగా చేయడం వలన ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఎంపిడిఓ కుళాయమ్మ పేర్కొన్నారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్ సభా భవనంలో యోగా శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒత్తిడిలోకి లోను కాకుండా ఉండేందుకు ప్రతి రోజూ ఉదయం యోగా చేపట్టాలని కోరారు. ఉద్యోగులు మానసికంగా, ఉల్లాసంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ జీవితంలో యోగ సాధనను అలవర్చుకొని ఆయుషు పెంచుకోవాలని కోరారు. యోగా వ్యాయామాలు శారీరక, మానసిక శ్రేయస్సుకు గణనీయమైన ప్రయోజనాలు ఉంటాయాని చెప్పారు. కాబట్టి ప్రతి రోజూ సమయాన్ని కేటాయించి యోగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, వైద్య సిబ్బంది, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# బహిరంగ సభకు తరలి రావాలి

## మాజీ జెడ్పిటిసి సభ్యులుతోట మహేశ్వరరెడ్డి



రాజుపాలెం, మేజర్‌న్యూస్:ప్రతి గ్రామం నుంచి కడపలో గురువారం జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడు బహిరంగ సభకు ప్రొద్దుటూరు శాసనసభ్యులు నంద్యాల వరదరాజులరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని మాజీ జెడ్పిటిసి సభ్యులు తోట మహేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు రాజుపాలెం మండలంలోని అన్ని గ్రామాలకు బహిరంగ సభకు వచ్చేదానికి బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు బహిరంగ సభకు తరలివచ్చే వారికి ఆయా గ్రామ పరిధిలోని టిడిపి నాయకుల ద్వారా భోజన సదుపాయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి కడప మహానాడు భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు

# ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో కవి సమ్మేళనం



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో తెలుగుకు వెలుగునిద్దాం అనే శీర్షికతో ఆంధ్ర సారస్వత పరిషత్ మరియు శ్రీ అచలానంద ఆశ్రమం సంయుక్తంగా జూన్ 8వ తేదీన కడప జిల్లా మైదుకూరు మండలం మైదుకూరు తాలూకా బ్రహ్మంగారిమఠం మండలం లోని తోట్ల పల్లె గ్రామంలో శ్రీ అచలానంద ఆశ్రమంలో తెలుగు భాషాభిమానుల, రచయితల కవుల, తెలుగు భాషోపాధ్యాయుల సమ్మేళనం నిర్వహించడం జరుగుతుంది కావున ప్రతి తెలుగు భాషాభిమానులు, కవులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కమిటీ నిర్వాహకులు తెలియపరిచారు మరిన్ని వివరాలకు జిల్లా సంచారకులు బొల్లు రామ మోహన్ 7207143600 నంబర్ ను సంప్రదించగలరు తెలిపారు.

## మహానాడు కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు తరలిరండి

### టీడీపీ కన్వీనర్ బోరెడ్డి రమణారెడ్డి



దువ్వూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో నేడు గురువారం కడప నందు మహానాడు భారీ బహిరంగ సభకు దువ్వూరు మండలం లోని ప్రతి గ్రామం నుండి వందలాదిగా టిడిపి కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని మండల టీడీపీ అధ్యక్షులు బోరెడ్డి వెంకట రమణారెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలం లోని ప్రతి గ్రామం నుండి మహానాడు ప్రాంగణానికి హాజరయ్యేదానికి రవాణా సౌకర్యం ఏర్పాటు చేయడమైనది అని తెలిపారు. అలాగే హాజరయ్యే ప్రతి ఒక్కరికి భోజన సదుపాయం కలదు.కావున మండలం లోని నాయకులు, కార్యకర్తలు ,పార్టీ అభిమానులు మరియు ప్రజలు స్వచ్ఛందంగా వేలాదిగా తరలి వచ్చి మహానాడు భారీ బహిరంగ సభను విజయవంతం చేయవలసినదిగా రమణారెడ్డి తెలియజేశారు.

## ఘనంగా ఎన్నారై మిత్రుని జన్మదిన వేడుకలు నిర్వహించిన మిత్రబృందం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలో శిల్పారామం నందు పులివెందులకు చెందిన చిన్ననాటి మిత్ర బృందం బుధవారం తేనేటి విందును ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా అమెరికాలో స్థిరపడ్డ మిత్రుడైన తిరిష్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మిత్రులందరు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరి కి ఒకరు గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం వాసు, చాందు, కర్ణ ,సాయి, కిషోర్, జైసింహ, సుబ్బారెడ్డి, సురేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బలిజ సంఘ అధ్యక్షుడు గూడూరు ప్రసాదును పరామర్శించిన ఎంపీ అవినాష్ రెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్: పులివెందుల బలిజ సంఘం నాయకుడు గూడూరు ప్రసాద్ కు యాక్సిడెంట్ జరిగి వైద్య చికిత్సల అనంతరం తన నివాసం వద్దకు వచ్చిన ప్రసాదును కడప జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పులివెందుల పట్టణ వైకాపా నాయకులు పరామర్శించారు. వివరాలు వెలితే గత కొద్ది రోజుల కిందట పులివెందుల నుండి అనంతపురం తన సొంత పనుల పై వెళుతుండగా మార్గ మధ్యలో ఇనోవా కారు యాక్సిడెంట్ లో తీవ్ర గాయాలు కావడంతో హుటా హుటిగా అనంతపునాయకుల ప్రైవేట్ హాస్పిటల్కు చేర్చగా అక్కడ ప్రథమ చికిత్సలు అనంతరం మెరుగైన వైద్య చికిత్సల కోసం బెంగళూరులో ఒక ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్సలు పొంది తన నివాసం వద్దకు వచ్చిన గూడూరు ప్రసాద్ ను జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్,కడియాల లక్ష్మీనారాయణ, వెంకటసుబ్బయ్య, సోపాల వీర, తదితరులు వారి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకుంటూ పలు సూచనలు సలహాలు అందిస్తూ జాగ్రత్తగా ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం పట్టణ నాయకులు మున్సిపల్ కోఆప్షన్ చంద్రమౌళి, సిద్దయ్య, బ్యాటరీల ప్రసాద్, తోటం శెట్టి హరి, రామాంజనేయులు, ఫోటో స్టూడియో హరి, కుల్లాయప్ప, భాకరాపురం కౌన్సిలర్, ఎక్స్ కోఆప్షన్ బాబయ్య, ఇతర నాయకులు కలిసి పరామర్శిస్తూ వారి ఆరోగ్యం భగవంతుని దయవల్ల కుదుటపడి అందరితో మామూలుగా కలిసి తిరిగే విధంగా భగవంతుడు ఆశీర్వదించాలని కోరుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

## ఋతుక్రమంలో మహిళాలు పరిశుభ్రత పాటించాలి

### వైద్యులు లక్ష్మి ప్రియా

వేంపల్లె, మేజర్‌న్యూస్ :మహిళలకు నెల వారిగా వచ్చే ఋతుక్రమంలో పరిశుభ్రత అనేది పాటించాలని వైద్యులు లక్ష్మి ప్రియా, హైల్త్ ఎడ్యుకేటర్ షఫీ ఉన్నిసా బేగం లు పేర్కొన్నారు. బుధవారం వేంపల్లెలోని రాజీవ్ నగర్ కాలనీలో ఋతుక్రమంపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఋతుస్రావం అనేది మహిళలకు సాధారణ ప్రక్రియ అన్నారు. 10 నుండి 14 సంవత్సరాల నుండి మొదలై 49 సంవత్సరాల వరకు ఆగి పోతుందని చెప్పారు. ఋతుస్రావం అయిన సమయంలో సాధారణంగా చేసుకొనే ప్రతి పనిని చేసుకోవచ్చు అన్నారు. ప్రతి రోజూ స్నానం చేసి శరీరాన్ని పరిశుభ్రతగా ఉంచుకోవాలని కోరారు. నాప్కిన్స్ ప్రతి 4 నుండి 6 గంటలకు ఒకసారి మార్చు కోవాలని కోరారు. నెలసరి సాధారణంగా 4 నుండి 5 రోజులు వుంటుందని తెలిపారు. కొంత మంది బాలికల్లో అసౌకర్యంగా ఉంటుందని చెప్పారు. ఛాతీలో నొప్పి, పొత్తి కడుపు నిండినట్లు అనిపించడం, కొంతమందిలో మలబద్ధకం అనేది ఉంటుందని చెప్పారు. ప్రతి నెలా సగటు 4 నుండి 5 రోజులు రక్తస్రావము జరుగుతుందని చెప్పారు. 5 రోజులలో 60 ఎంఎల్ రక్తం కోల్పోతారని చెప్పారు. ఒక వేళ నెలసరి క్రమబద్ధం అవ్వకపోతే దగ్గరలో ఉన్న గైనకాలజిస్టుతో చూపించుకోవాలని చెప్పారు. విశ్రాంతి, పోషకాహారం ఐరన్ కలిగిన ఆకుకూరలు, పండ్లు కూరగాయలు తీసుకోవాలని కోరారు. ఋతుస్రావం పట్ల మూఢనమ్మకాలు విడిచి పెట్టాలని కోరారు. శానిటరీ ప్యాడ్స్ ప్రతి ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎంపిహెచ్ఇఓ ఫక్రుద్దీన్ , సూపర్ వైజర్ లు అరుణ దేవి, అంకయ్య, సిహెచ్ఓ బసయ్య, ఎఫ్ హెచ్ ఎస్ కౌన్సిలర్ .ప్రభావతి, ఎఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

## ప్రమాదవశాస్తూ ఇసుక ట్రాక్టర్ బోల్తా

వేంపల్లె, మేజర్ న్యూస్:

స్థానిక కడప పులివెందుల రోడ్డు లోని స్వామి వివేకానంద హై స్కూల్ సమీపంలో ప్రమాదవశాస్తూ ఇసుక ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వేంపల్లి నుండి ఇసుకను పులివెందులకు తీసుకెళుతుండగా ట్రాక్టరు మధ్య టైరు విరిగిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. ఇసుక ట్రాక్టర్ బోల్తా పడడంతో డ్రైవర్ రాజా కు స్వల్ప గాయాలయ్యాయి. ట్రాక్టర్ వీలు విరగడంతో సుమారు 20 మీటర్ల వరకు ఈడ్చుకుంటూ వెళ్లి బోల్తా పడింది. దీంతో ట్రాలీలో ఉన్న ఇసుక అంతా రోడ్డుపై పడింది. అయితే పెద్ద ప్రమాదమే తప్పింది. వెనుక వైపు ఎటువంటి వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

# ఖూన్ కా రిష్టా ట్రస్ట్ సేవలు అభినందనీయం

### సంఘ సేవకులు సలావుద్దీన్



కడప టౌన్ మేజర్‌న్యూస్: ఖూన్ కా రిష్టా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దో రోటీ క్యాంపెయిన్ సందర్భముగా కడప రిమ్స్ ఆసుపత్రిలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కడప నగరానికి చెందిన ప్రభుత్వ రిమ్స్ ఆసుపత్రిలో ఖూన్ కా రిష్టా చైర్మన్ యం.తారిక్ అలీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా ప్రముఖ సంఘ సేవకులు, ముస్లిం సమైక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్ విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా హైదరాబాద్ లో అజర్ మాక్బుసి ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నారు,ఈ రోజు దో రోటి క్యాంపెయిన్ అనే నినాదంతో ఖూన్ కా రిష్టా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తారీఖు అలీ ఆధ్వర్యంలో చేయడం హర్షణీయం అని తెలిపారు,ఇలాగే మున్ముందు కూడా వీరి సేవలు కడప పేద ప్రజానీకానికి అందించాలని కోరారు.అలాగే సంస్థ సభ్యులందరికి అభినందించారు.ఈ కార్యక్రమంలో కడప రిమ్స్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్,సంస్థ సెక్రటరీ గౌస్,సభ్యులు మౌలా అలీ సయ్యద్,నిసార్, ఖలీల్, మైను, సమీవుల్లా తదితరులు పాల్గొన్నారు

## 31న ఛలో వరంగల్



కమలాపురం, మేజర్‌న్యూస్ : 31న నిర్వహించనున్న చలో వరంగల్ విజయవంతం చేయాలని ఎంఆర్పి జిల్లా ఉపాధ్యక్షుడు నరసింహ మాదిగ తెలిపారు బుధవారం వల్లూరు మాదిగ కాలనీలో కార్యకర్తల సమావేశ నిర్వహించారు ఈ సమావేశ కడప జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు తీసుకొని ఢిల్లీ నుండి తొలిసారి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగ అన్నకి ఘన స్వాగతం పలకడానికి పెద్ద ఎత్తున కదలిరావాలి తెలిపారు. భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కి ఘన స్వాగతం పలకడానికి ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలిరావాలని మరియు అదే రోజు హనుమకొండలోని కాకోజీ కళాక్షేత్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్యవర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు. మరియు అనుబంధ సంఘాల నాయకులు కవులు కళాకారులు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతంచేయాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎం ఆర్ పి ఎస్ కమలాపురంనియోజకవర్గ అధ్యక్షులు ప్రసాద్ మాదిగ బాలాజీ మునయ్య మాదిగ, నాయకులు అయ్యన్న మాదిగ, సుబ్బరాయుడు మాదిగ తదితరులు పాల్గొన్నారు